

# వద్దు కట్నం

వి. ఆర్. తాళ్ళూరి

"ఏంరా! మరి మీ ఉద్దేశ మేంటి?" ముగ్గురి ముఖాల్ని చదవాలని ప్రయత్నించాడు సుబ్బన్న.

పెద్దవాడు వెంకటరత్నం అందుకున్నాడు "మావయ్యా! నీకిదేం న్యాయం గాదు. పెద్దోడికి పెళ్ళి కాకుండా, చిన్నోడికి పెళ్ళిచేసేత్తే అంతా ఏవంటారు చెప్పు? పెద్దోడికి లేనిపోని వంకలు తగిలించరూ అంతా?? ముందే చిన్నోడికి పెళ్ళెందుకయ్యిందీ?" అని ఆడిని మూడుముళ్లూ వెయ్యనిత్తారా ఈ జన్మంలో?"

"అదంతా నా కవసరం ఆలోచించుకుని రేపు పొద్దుటికి ఏ మాటా చెప్పండి! రేపు మద్దాం కొమార దేవ పోల్నాత్తున్నారు." సుబ్బన్నలేచి, లోనికి వెళ్ళిపోయాడు. తలుపు చాటునున్న లక్ష్మి అతని కళ్లకి కనుపించలేదు కానీ, బిందె వేసుకుని నూతికేసి వెళ్ళిపోయాదు

మౌనంగా ముగ్గురు అన్నదమ్ములూ లేచి ఇంటికి బయలుదేరారు "ఏం జేద్దాంరామరి? అడిమ్మన్న వెయ్యా ఇచ్చి రాములుకి పెళ్లి చెయ్యద మేనా......?" అన్నగార్నుమవరిమా సుబ్బారావు బాధగా ప్రశ్నించాడు.

జవాబుగా రత్నయ్య, "ఊ." అని మాత్రం అనగలిగేడు.

"అవును సుబ్బన్నకి వెయ్యాఇచ్చి రాములుకి పెళ్లి జేసేత్తే .. గంగరాజావేం జెయ్యాలి? రాములు కోసం సుబ్బన్న కూతురుండవేగా వెయ్యిరూపాయలతో గంగరాజుకి పెళ్ళి ప్రయత్నాలు చేస్తున్నది. సుబ్బన్న ఇంతటి విశ్వాసంలేనోడా? ఏదో నెపంతో తన నోటితోనే "రాములుకి పెళ్లి గంగరాజు కయ్యేవరకూ చెయ్యం" అనిపించి, నేరం తన మీదేరుద్ది, కూతుర్ని మరొకళ్ళ కివ్వాలనుకుంటున్నాడా? మనసంటూ ఉన్నవాడు చేసే పనేనా ఇది? కాదు డబ్బు కావాలిప్పుడు వాడికి కాసులు దూసి ఊసులు మార్చేరకం వాడు ఇప్పు డవి తనదగ్గరలేవు. అందుకే అంత అలుసయ్యింది

"సుబ్బన్నా! రాములు నీ అల్లుడౌతాడని మాటిచ్చెయ్యా! .... మాటియ్యి" ఆయాసంగా బరువుగా వెయ్యిపోసేడు నారాయుడు మరణశయ్య మీదినుంచి.

"అలాగేబావా! రాములు నా అల్లుడు పరా!" చేతిలో చెయ్యివేసి మరీ చెప్పేడు సుబ్బన్న.

తలదగ్గర కూర్చున్న రాములు చేతిని ఆ చేతిలో పెట్టి, ఆయాసంగా, ఆనందంగా ఊపిరి పీల్చుకొన్నాడు నారాయుడు "ఒరే సుబ్బన్నా! నా కిక బతకాలనిలేదురా ఈ బాధల్తో. జేగి వెళ్ళిపోతే బావుండిపోను" అన్నాడు బాధగా.

ఆ మర్నాడే ఆ ముసలి ప్రాణం గుటుక్కు మన్నది.

ఆ సుబ్బన్నేనా నేడు .. కాదు......వాడికీ వీడికీ పదిహేనేళ్ళ దూరం ఆడికీ న్యాయా మర్మంతెలిసే.... వీడికి అయ్యేకాదు మరెన్నో తెలుసు అప్పటికీ, ఇప్పటికీ ఇంతో అంతో తేడా రానేవచ్చింది. వెయ్యిన్నర రూపాయలు పోసి తమ్మా, సుబ్బారావు పెళ్లిళ్ళు చేసుకున్నారు. పెళ్లికానోళ్లతో గంగయ్యని విడిచి సుబ్బన్న అప్పుడే చెప్పేడు రాములు పెళ్ళికావా లంటున్నాడు. దానికోసం వెయ్యి రూపాయలు ఇమ్మనుకొమ్మంటున్నాడు. లేకపోయిందో, మరో వారానికల్లా లక్ష్మి మరొకళ్ళ కోడలై పోతుంది. అంతేనా?. . జరగవలసిందేనా ఊహూ మరి .. రాములు పెళ్లి చేసేత్తే . ఊహూ! గంగరాజావేం జెయ్యాలి ముందే వాడి పెళ్ళి జరగాలి! పెద్దింటోళ్ళు పెళ్ళికూతుర్ని డబ్బిచ్చేయ్యమంటారు లేనోళ్ళ పెళ్లి కూతురుకే ఎదురిచ్చుకోడం రివాజు డబ్బిచ్చుకో ప్లాతే కాస్త కలవాళ్లే పిల్లని తన్నుకుపోతారు.

31వ పేజీ చూడండి



